06/03/2025 19:41:01

**UNICODE text not appearing**

Seena_HSM

Hide Back Forward Print Options

Contents | Search

- Mosquito Menace
- ????
- Topic 3

Navigation: <Root level>

# ఎవరు

ఫోన్ రింగవడం విని, మంచం మీదనుంచి లేచి రిసీవర్ అందుకున్నాడు వినయ్.

"హలో..."

"....."

"అలాగా! నేనిప్పుడే బయలుదేరి వస్తున్నాను.."

రిసీవర్ క్రెడిల్ మీద ఉంచి తన యూనిఫాం అందుకున్నాడు.

"ఏమిటండీ...ఎక్కడినుంచి ఫోను?" అతని భార్య వసుమతి అడిగింది.

"ఖైరతాబాదులోని కీర్తన అపార్ట్ మెంట్స్ లో ఓ అమ్మాయి హత్య చేయబడింది."

"మీరు వెళ్ళే తీరాలా? అసలే నాన్నగారు ఊరికి బయలుదేరినప్పట్నుంచీ ఒంటరితనం వల్ల మనసంతా ఏదోలా ఉంది. ఇప్పుడు మీరూ వెళ్తే నేను పిచ్చిదాన్నయిపోతాను. మీ బదులు ఇంకెవరినన్నా పంపలేరా?" అభ్యర్థనగా అడిగింది.

ఆమెను అలా చూస్తూంటే అతనికి జాలేసింది. వాళ్ళ పెళ్ళయి ఆరునెలలు కూడా కాలేదు. ఆమె కాపురానికి వచ్చి రెండు నెలలు కావస్తోంది. అయితే పోలీసు ఉద్యోగంలో ఉండే ఇబ్బందులు పెళ్ళిచూపులనాడే ఆమెకు విశదపరిచాడు.

వినయ్ అందం, చురుకుదనం చూడటంవల్ల, అతని మంచితనం గురించి విని ఉండటం వల్ల మరో ఆలోచన లేకుండా వెంటనే పెళ్ళికి ఒప్పుకుంది. వినయ్ కూడా ఆమెని ఎంతో ప్రేమగా చూసుకుంటున్నాడు. కాకపోతే వారానికి ఒకటి రెండుసార్లు ఇలా రాత్రివేళల్లో బయటకు వెళ్ళాల్సివస్తుంది. ఇన్నాళ్ళూ వసుమతి తండ్రి తమతో ఉండటం వల్ల పెద్దగా ఇబ్బంది అనిపించలేదు. కానీ, ఆరోజు తండ్రి కూడా తనకి అర్జెంటు పని ఉందని ఊరికి వెళ్ళడంతో ఆమె మరింతగా ఒంటరితనం ఫీలవుతోంది.

"వసూ..అదెలా వీలవుతుంది? మా స్టేషన్ పరిధిలో జరిగింది కాబట్టి నేను వెళ్ళి తీరాలి. వీలయినంత త్వరగా వచ్చేస్తానుగా...ప్లీజ్!" అనునయంగా అన్నాడు.

వినయ్ వెళ్ళాక తలుపు గడియ వేసుకుని మంచంపై కూర్చుని ఆలోచిస్తూ ఉండిపోయింది. పదినిమిషాల తర్వాత ఫోన్ మ్రోగడంతో ఉలిక్కిపడి రిసీవర్ అందుకుంది.

"నేనమ్మా..." తండ్రి గొంతు వినిపించడంతో ఆమెకెంతో ధైర్యం వచ్చింది.